# కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలి

## ■ ఏఐయూకేఎస్ చిర్ర సూరి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జనవరి 9న ఇండియా డిమాండ్ డేగా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో పీఆర్ఓ పి.విశ్వ ప్రసాద్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రతినిధి బృందంతో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. దేశ రైతాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 50 శాతం పెట్టుబడి కలిపి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించిన రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను రద్దు చేయాలని, ఉద్యమం సందర్భంగా మరణించిన అమర రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అజిత్ సింగ్ దల్లే వాలతో చర్చించి దీక్షను ఉపసంహరణ చేయించి ఆయన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులందరినీ ఐక్య చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కోశాధికారి మైదం పాణి, ఏఐయూకేఎస్ వరంగల్ జిల్లా నాయకులు అర్షం సుధాకర్, సతీష్, ప్రకాష్, రమేష్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం పీపీ యూనిట్ పరిశీలన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎంజీఎం హాస్పిటల్ ఆర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీపీ యూనిట్)ను గురువారం వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్. మోహన్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్.మోహన్ సింగ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని డాక్టర్ ను కోరారు. ముఖ్యంగా ఆల్ నేషనల్ ప్రోగ్రామ్స్ 100 శాతం టార్గెట్ రీచ్ కావాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉందని పిల్లలు, వృద్ధులు సాయంత్రం నుంచి ఉదయం వరకు బయట తిరుగడం మంచిది కాదని సూచించారు. ఒకవేళ అత్యవసర పరిస్థితిలో బయటికి వెళ్లాల్సి వస్తే స్వెటర్, ఉలన్ దుస్తులు ధరించి బయటికి వెళ్లాలని తగు సూచనలు ఇచ్చారు. ఏఎన్ సీ క్లినిక్ లో ఎంజీఎం పీపీయూనిట్ వైద్యాధికారి డాక్టర్.ఎం.యశస్విని గర్భిణీలకు చెక్ చేసి ఐరన్, కాల్షియం మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నర్మద, రామ రాజేష్ ఖన్నా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరికి ఆహ్వానం



**వరంగల్ వాయిస్, దామెర :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహా జాతరకు రావాలని గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఆలయ ప్రధాన పూజారి తూర్పాని శ్రీనివాస చార్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మండల పార్టీ అధ్యక్షులు మన్యం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జక్కుల రాణి రవీందర్, జన్ను స్వప్న రామచందర్, మండల యూత్ అధ్యక్షులు నల్ల సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపాక భిక్షపతి, గడ్డం వెంకటేష్, భద్రయ్య, పోలెపాక ప్రశాంత్, అర్జున్, బాగాది రమేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, దామెర :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేస్తున్నఅభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఊరుగొండ నుంచి నవ చేతన ఆటో యూనియన్ అసోసియేషన్ సభ్యులు, డప్పు కళాకారులు, యువత 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి వారికి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు పోలేపాక భిక్షపతి, నల్ల విజేందర్, ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్ బాబు, కోశాధికారులు పోలేపాక సుమన్, పోలేపాక శ్రీకాంత్, గూడూరు విజేందర్, కీసర రాజు, పోలేపాక కరుణాకర్, తిక్క శ్రీధర్, కౌడగండ్ రంజిత్, వర్ణం రాజిరెడ్డి, నితిన్ ప్రశాంత్, జన్ను రమేష్, డప్పు కళాకారులు నల్ల రామచందర్, విజేందర్, జన్ను స్వామి, నల్ల ఐలయ్య, నల్ల స్వామి, పోలేపాక రాజయ్య, జన్ను సాంబయ్య, నల్ల సదయ్య రమేష్, అఖిలాదం, పోలేపాక రాజు, యూత్ నాయకులు కోల నరేష్, పోలేపాక ప్రవీణ్, దౌడు మహేష్, పోలేపాక సునీల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు, జక్కుల రాణి రవీందర్, జన్ను స్వప్న రామచందర్, మండల యూత్ అధ్యక్షుడు సుధాకర్, రాంపాటి అధ్యక్షులు పోలేపాక భిక్షపతి, పోలేపాక ప్రశాంత్, పోలేపాక అర్జున్, గడ్డం వెంకటేష్, కొంకనపు భద్రయ్య, పోలపాక క్రాంతి, దుప్పటి స్వామి, ధోయిపాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కిచెన్ సామాగ్రి అందజేత



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ సంబంధించిన గర్ల్స్ హాస్టల్ కు కీర్తిశేషులు తొగరు విజయ–గోవర్ధన్ రెడ్డి పేర్ల మీద మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి కిచెన్ సామాగ్రి( గ్యాస్ స్టవ్, మిక్సీ) అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ మెట్ పల్లి జ్యోతి, కే.స్రవంతి, ఏఎన్ఎం రోజా, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుర్రి మోహన్, వంగపండ్ల చిన్న రాజు, మండల భాస్కర్, మేడి సుధాకర్, మిల్కూరి అశోక్ రెడ్డి, మల్లాడి వీరారెడ్డి, భేతి రజాకర్ పాల్గొన్నారు.

## డీపీఆర్ఓను కలిసిన సంఘ నేతలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఇటీవల నూతనంగా నియమితులైన టీయూడబ్ల్యూజే హెచ్–143 అర్బన్ కమిటీ నాయకులు గురువారం డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్ కుమార్, రాసూరి లక్ష్మణ్, గందసీరి వెంకన్న, అమ్మటి వెంకన్న, సహాయ కార్యదర్శులు తోకల రామచంద్రయ్య, బండి రాజ్ కుమార్, గుంటి శ్రీధర్, సభ్యులు యాకూబ్ పాషా, ఆకుల నవీన్, సీతారాం నాయక్, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, గౌస్ పాషా, పురుషోత్తం పాల్గొన్నారు.

## దూరదర్శన్(డీడీ యాదగిరి) ఆటపాట



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని చారిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీవేయి స్తంభాల రుద్రేశ్వరాలయంలో దూరదర్శన్ (డీడీ యాదగిరి)వారి ఆధ్వర్యంలో ఆట పాట కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. వివిధ రకాలైన వేషధారణతో భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను వెలికి తీసే విధంగా మరుగును పడ్డ కళా రూపాలు గుర్తుచేసేలా జానపద గీతాలాపన సరదా కథలు, మంద యక్షగానం, ఒగ్గు కథ, చిందు యక్షగానం వంటి కళారూపాలను ప్రముఖులైన ఆర్టిస్టులతో "ఆట పాట" ఎపిసోడ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ యాజమాన్యం ప్రోగ్రాం నిర్మాత మధు రాయుడు, ఏవీ నాగేశ్వరరావు, ఎం.పల్లాస్ వాౖరావు దూరదర్శన్ టీం పాల్గొన్నారు.

## ఎంజేపీ విద్యార్థులకు వైద్య శిబిరం




**వరంగల్ వాయిస్, నర్సంపేట :** గిర్నిబావిలోని ఎంజేపీ టీడబ్ల్యూఆర్ఎస్ స్కూల్ లో ఆర్బీఎస్కే నర్సంపేట బీ టీం రక్తహీనతకు సంబంధించిన హిమోగ్లోబిన్ పరీక్షలు, జనరల్ హెల్త్ చెకప్స్ నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి దాదాపు 230 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. 95 శాతం నార్మల్ గానే ఉండగా, మూడు శాతం తక్కువ రక్తహీనత ఉన్న వాళ్లకు టాబ్లెట్స్ ఇచ్చి, రెండు శాతం మందిని ఎంజీఎంహెచ్ కు డీఈఐసీకి రిఫర్ చేశారు. రక్తహీనతకు తీసుకునే ఆహారం, జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఓ. మల్లయ్య, ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ మధుల, ఏఎన్ఎం దివ్య, ఫార్మసిస్ట్ అన్నపూర్ణ, హెల్త్ సూపర్ వైజర్ శారదా, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి

## ➲ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సాకరాశి కుంట జంక్షన్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అకడమిక్ సిబ్బంది నియామకం, ప్రమోషన్ కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025ను రద్దు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇర్ఫాన్, బురహాన్, రహేల్, వినయ్, రంజిత్, ఉదయ్, అక్బర్ పాల్గొన్నారు.